


తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం...

తెలుగు దిన పత్రిక




సంపుటి - 1 సంచిక - 302 శుక్రవారం 29 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -7 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే

# కఠిన చర్యలు

**ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం**

**తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి : సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు.

మిగతా 2లో...

### సర్వేలో సీఎం వివరాలు నమోదు

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

## పదో తరగతిలో ఇంటర్నల్

# మార్కుల విధానం రద్దు

**తెలంగాణలో పదో తరగతి మార్కుల విధానంలో కీలక మార్పులు**

**ప్రస్తుతం ఇంటర్నల్‌కు 20 మార్కులు**

**ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయం**



హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతికి 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది.ఇక నుంచి 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్స్ ఇవ్వాలని నిర్ణయించింది.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల

# పరిష్కారానికి చర్యలు

**అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో దరఖాస్తుల పరిష్కారం**

**భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ**

**సర్క్యులర్ జారీచచేసిన నవీన్ మిట్టల్**

హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

**రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ వెల్లడి**

**ఓవర్ హాలింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్**

**ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి అనుగుణంగా యూనిట్**




2లో.

# జార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

**14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సోరెన్**

**ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్**

**కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు**



2లో.



## ఫుడ్‌పాయిజన్‌పై

# టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి.

మిగతాది 2లో...

## రుణమాఫీ పేరుతో

# పంగనామాలు

- రైతు భరోసాకు ఎగనామం
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.

మిగతాది 2లో...

# మరోసారి ఢిల్లీకి సీఎం

**నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం**

హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.



# మూసీ ప్రాజెక్టుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

## : హరీశ్‌రావు



హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

# మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

- ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు
- రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
- రూ.17 కోట్లు కేటాయింపుకు అడుగులు
- గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం






హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు. తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు. దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

**రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..! పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు**



హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది. ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ ర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. శనివారం ్క్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

# పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.

# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చె ప్పింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏ ర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. విభజన హామీలలో ఇది కూడా ఉం ది. ప్రస్తుతం కాజీపేటలో ఉన్న ఓవర్ హా లింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జా రీ చేసింది. అప్‌గ్రేడ్ చేయాలని గత ఏడాది జులై 5న దక్షిణ మధ్య రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లేఖ రాసింది. అప్ గ్రేడ్ చేసిన యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ,ఈఎంయూ కోచ్‌లను తయారు చేసేందుకు అనుగుణంగా యూనిట్‌ని అభివృద్ధి చేయడానికి ఈ ఏ డాది సెప్టెంబర్ 9న రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కాజీపేట రైల్వే కోచ్ డిమాండ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటు చేసి కేంద్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు కో రాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం గమనార్హం.

## రుణమాఫీ పేరుతో పంగనామాలు

(మొదటి పేజి తరువాయి)

ఇలాంటి అంశాలపై తరచూ ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

## జార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): జార్ఖండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝార?ండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

# ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

**దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..**

**కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్**

హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు. సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు.

జర్నలిస్ట్ వార్త
RNI NO:Title-Code:-TELTEL02102
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
శుక్రవారం 29 నవంబర్ 2024

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా సంఘములో సభ్యురాలుకావాలి -ఏపీ ఎమ్ మాధవ్





**బోథ్ / నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణబీమా, ప్రమాద బీమా పథకాలు మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని,18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా సంఘములో సభ్యురాలుకావాలని ఏపీ ఎమ్ మాధవ్ అన్నారు. గురువారం మండలం లోని ఐ కేపీ కార్యాలయం లో ప్రభుత్వం కల్పిస్తున్న బీమా లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రుణబీమా ప్రమాద బీమా ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుంది. రుణబీమా రెండు లక్షలు ప్రమాద బీమా 10 లక్షలు మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గొప్ప వరంఅన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా సామాజికంగా మహిళలను చిన్నచూపు సమాజంలో చూడకుండా వారికి కూడా బడా వ్యాపారులుగా స్వయం కృషితో తల ఎత్తుకొని తిరిగేలా మహిళలను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చాలని ఉద్దేశంతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 14/03/2024/తేదీ నుంచి పై రెండు బీమా పథకాలను అమల్లోనికి తీసుకొని వచ్చింది ఈ భీమా యొక్క లక్ష్యం స్వయం సహాయక సంఘంలో సభ్యురాలయం ఉండి రూపాయలు రెండు లక్షల వరకు బ్యాంక్ గ్రామ సంఘం నుంచి సిఐఎఫ్ రెండు లక్షల వరకు అప్పు పొంది ఆమె సహజ మరణం పొందితే ఆమెపై ఉన్నటువంటి ఈ అప్పుని ప్రభుత్వమే అప్పు కడుతుంది. ఈ అప్పు కట్టాలంటే. సంఘం సభ్యురాళ్లకు సంబంధించిన ఆధార్ కార్డు. మరణ ధృవీకరణ పత్రము. ఆమె ఉన్న సంఘము యొక్క సంఘం సభ్యుల 80 శాతం సభ్యులతో తీర్మానం గ్రామ సంఘం 80% సభ్యులతో తీర్మానం. సంఘం సభ్యురాలు అప్పు తీసుకొని ఆమె చనిపోయే వరకు కట్టిన అప్పు వివరాల కోసం సంఘం పొదుపు ఖాతా లోన్ ఖాతా స్టేట్మెంట్ చూసి ఆమె ఎంత ఎంత అప్పు తీసుకున్నది ఆ అప్పు యొక్క లెక్కలను కరెక్ట్ గా చేసి తీర్మానంలో రాసి ఆ తీర్మానం కాఫీని ఏపీఎం లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసి సంబంధిత డాక్యుమెంట్స్ ని అప్లోడ్ చేయాలి. అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ సరియైన ఉంటే ఆమె కట్టవలసినటువంటి అప్పు పూర్తిగా ప్రభుత్వమే అప్పుని భరిస్తుంది ఇది రుణ భీమా పథకం యొక్క ఉద్దేశం ప్రమాద బీమా స్వయం సహాయక సంఘంలో ఉండి ఆమె బ్యాంకు నుంచి ఎటువంటి అప్పులు తీసుకున్న తీసుకోకపోయినా కేవలం సంఘంలో సభ్యురాలి ఉండి ప్రమాదవశాత్తు ఉదాహరణకు పిడుగు పడి విద్యుత్ షాక్ తో పాముకాటుతో ప్రకృతి వైపృత్యాలు వల్ల అగ్ని ప్రమాదం తదిత ప్రమాదం వల్ల సంఘంలో ఉన్న సభ్యురాలు ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందితే అ సంఘ సభ్యురాల మృతికి గల కారణాలకు సంబంధించినటువంటి డాక్యుమెంట్స్ ఆధార్ కార్డు పాన్ కార్డ్ డెత్ సర్టిఫికేట్ ఆమె సంఘంలో ఉన్న సభ్యురాలు తీర్మానం గ్రామ సంఘం సభ్యుల తీర్మానం పై రెండు తీర్మానాలు 80% సభ్యుల సంతకాలతో ఉండాలి ఆమె పొదుపు అకౌంట్ ఖాతా లోన్ అకౌంట్ ఖాతా పోస్ట్ మార్టం రిపోర్ట్ ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఫైనల్ రిపోర్ట్ ని సబ్మిట్ చేయాలి. పై సర్టిఫికెట్లన్నీ మండల సమాఖ్య ఏపిఎం లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసి అప్లోడ్ చేయడం జరుగుతుంది. ఈ డాక్యుమెంట్స్ అన్ని సక్రమంగా ఉంటే వెంటనే ప్రభుత్వం చనిపోయిన సంఘం సభ్యురాలు వారసులకు 10 లక్షల రూపాయలను వారి నామిని అకౌంట్లో జమ చేస్తుంది. ఒకవేళ ప్రమాదవశాత్తు సంఘంలోని సభ్యురాలు ప్రాణాలతో బయటపడి జీవచ్చం లాగా మంచానికి పరిమితం అవుతాయి ఆమెకు అయిదు లక్షల రూపాయలు వరకు ప్రమాద భీమను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆ డబ్బులను ఆమె యొక్క వ్యక్తిగతలో ఖాతాలో జమ చేస్తుంది ఇది ప్రమాద బీమా పథకం ఉద్దేశము కాబట్టి 18 నుంచి 59 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళ సంఘంలో చేరాలని ప్రభుత్వం పదేపదే ఆదేశాలను జారీ చేస్తుందన్నారు. ఈనెల 14 నుంచి వచ్చే నెల డిసెంబర్ 9 వరకు మహిళా వారోత్సవాల్లో భాగంగా ప్రతి మహిళ సంఘంలో చేరితే పై లాభాలు వారికి కూడా వర్తిస్తాయి. సంఘం బయట ఉన్న మహిళలందరూ సంఘంలో చేరండి ప్రభుత్వం ప్రకటించిన రుణబీమా ప్రమాద భీమను పొందాలని సద్విని చేసుకోవాలని అధికారులను మహిళలను కోరుతున్నారు. ఈ భీమా అవకాశం 13/4/2025/మాత్రమే ఉంటుంది. తదుపరి ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలపై ఆధారపడిందన్నారు. ఎవరైనా సంఘంలో ఉన్న సభ్యురాలు మీ మీ గ్రామాలలో చనిపోతే మీ గ్రామ సంఘాల సమావేశాలు బలోపేతం కోసం పనిచేసే వివో మీ క్లస్టర్ సిసిని సంప్రదించండి. వారు అందుబాటులో లేకపోతే మండల స్థాయిలో మండల సమాఖ్యలో పని చేసే ఏటీఎం ని సంప్రదించండి. మీ సందేహాలను నివృత్తి చేయడానికి ఈ ముగ్గురు పనిచేస్తారు. ఇప్పటివరకు సంఘంలో చేరకుండా బయట ఉన్న మహిళలు అందరూ సంఘంలో చేరి ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలలో భాగ్యస్వామ్యం కావాలని అధికారులు మహిళలని కోరుతున్నారు.ఈ కార్యక్రమం లో సీసీ లు, సి ఏ లు,మహిళా సంఘాల అధ్యక్షులు మహిళలు వున్నారు.

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని కలిసిన తెలంగాణ అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు



బోథ్ / నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆదిలాబాద్ జిల్లాలోని అంగన్ వాడి టీచర్ల, ఆయాల సమస్యలను అసెంబ్లీలో గళమెత్తాలని గుజరాత్ రాష్ట్రం తరహాలో 3, 4 త్ క్లాస్ ఎంప్లాయిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించాలన్నారు. టీచర్లకు వేతనం 26 వేలు, ఆయాలకు 13 వేలు అందించాలని ఆదిలాబాద్ జిల్లా అంగన్ వాడి టీచర్ల, ఆయాల తరపున డిసెంబర్ 9వ తేదీ నుంచి జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తప్పకుండా అసెంబ్లీలో గళమెత్తునని హామీ ఇచ్చారు.

## నేడే మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష

బోథ్ / నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త): గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గురువారం బోథ్ మండలంలోని 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలలు తెలుగు,ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలు,కేజీబీవి, ఆశ్రమ పాఠశాలల్లో నేడు ఉదయం 11 గంటలకు మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోథ్ నందు నిర్వహించబడుతుందని గణిత ఫోరం బోథ్ మండల కన్వీనర్ గజేందర్,ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోథ్ ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుండి 10 వ తరగతి చదివే విద్యార్థులు ప్రతి మాధ్యమం నుండి ముగ్గురు చొప్పున ఈ పరీక్షకు హాజరు కావచ్చన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే గణిత ప్రతిభా పరీక్ష, డిసెంబర్ 11, 2024 రోజున ఆదిలాబాద్ లో ఉంటుందని తెలిపారు.

## గిరి వికాసం పథకం నిధుల మంజూరుకు కృషి చేయండి

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి





బోథ్ / నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త): ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గిరి వికాసం పథకం కింద మంజూరైన బోరు బావుల కు నిధులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నక్ తిరుపతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి కోరారు.గురువారం హైదరాబాదులో గల సంక్షేమ భవన్ లో తన కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ పథకం వల్ల వందలాది మంది గిరిజనులు ఖరీఫ్,రబీ సీజన్ లో రెండు పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు తొమ్మిది కోట్ల రూపాయల నిధులు పెండింగ్లో ఉన్నాయని వాటి మంజూరుకు చొరవ చూయించి గిరిజన ఆదివాసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. త్వరలోనే జిల్లా ఇన్చార్జి మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని ట్రైకార్ చైర్మన్ తిరుపతి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొమరం కోటేశ్వర్, మడావి భీమ్ రావు, మేస్త్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సోనాల మండల సంబురాలు











బోథ్ / నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త): సమిష్టి గా మండలాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లాలని సాధన కమిటీ అన్నారు. గురువారం సోనాల మండల సాధన కమిటీ ఆధ్వర్యంలోసంబరాలు అంబరాంటాయి. ఈ సందర్భంగా అన్ని గ్రామాల ఉద్యోగ, నిరుద్యోగ, వ్యాపార అన్ని కులసంగాలు, యువజన సంఘాలు, రైతులు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు అందరూ కలిసి హనుమాన్ మందిర్ నుండి శివాజీ వరకు ర్యాలీగా అందరూ కలిసి ఐక్యత గ వెళ్లి మహానుభావులందరికి పూలమాలలు వేసి ఘనంగా విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. పార్టీలకి అతీతంగా ఫోటో రాజకీయాలు కాకుండా సమిష్టి గ మన మండలాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లాలని సాధన కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమం లో చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు, నాయకులు, తదితరులు అందరూ పాల్గొన్నారు

## నిరుపేదలకు దుస్తులు దుప్పట్లు పంపిణీ

-ఏజెన్సీ ప్రాంతంలో మేడేపల్లి గిరిజన గ్రామాలను ఆదుకోవాలి

-కరెంటులేక చీకట్లోనే జీవనం కొనసాగిస్తున్నప్రజలు

-సహాయం కోసం ఎదురుచూస్తున్న గిరిజన ప్రాంత ప్రజలు

-బ్రదర్ కే ఇశ్రాయేలు



తల్లాడ /నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): నిరుపేద కుటుంబాలకు తమ వంతుగా దుప్పట్లు దుస్తులు పంపిణీ చేశి ఆర్థిక సాయం చేయడం జరిగిందని బ్రదర్ కే ఇశ్రాయేలు అన్నారు. గురువారం తల్లాడ మండలం, గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో మేడేపల్లి గిరిజన గ్రామాలను సందర్శించి తమ వంతు సాయం చేశామన్నారు. ఈ గ్రామాలు దాదాపు 10 కిలోమీటర్ అడవిలో ఉంది. గ్రామంలో 60 కుటుంబాలు,నివసిస్తున్నారు. గ్రామంలో పదేళ్ల లోపు పిల్లలు300 మంది నివసిస్తుని . గ్రామానికి సరైన రహదారి మార్గాలు లేవు.కమ్యూనికేషన్లు లేవు., విద్యుత్తు లేదు.రవాణా లేదు. చాలా పేద కుటుంబాలు. జీవనం కొనసాగిస్తుండగా తమ సభ్యులందరూ గ్రామానికి చేరుకొని 100 చీరలు, 50 దుప్పట్లో పిల్లలకు దుస్తులు, వృద్ధులకు.20. సెంటర్లో సహాయం అందించామని తెలిపారు. సిస్టర్. కే. సునీత. ప్రియాంక. ప్రవళిక.ఈ కార్యక్రమంలో పాల్గొన్న.బ్రదర్. మోదుగు సురేష్,సంఘ సభ్యులు పాల్గొన్నారు

## నాణ్యమైన భోజనం క్వాలిటీ విద్యను అందించాలని సూచనలు

### -అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన తహాశీల్దార్ విజయ సాగర్



వర్ధన్నపేట/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): నాణ్యమైన విద్య, క్వాలిటీ భోజనం అందించాలని వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్ అన్నారు. గురువారం

వర్ధన్నపేట మున్సిపాలిటీలో గుబ్బెడి తండా, భవానికుంట తండా, ఇల్లంద కస్తూర్బా గాంధీ స్కూల్,అంగన్వాడి సెంటర్ లను తనిఖీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేసామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థుల కు సక్రమంగా అందించాలన్నారు.

ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తున్నారాని, బియ్యం ,కోడిగుడ్లు, పప్పులు ,నూనె వంట సామాగ్రిలను పరిశీలించడం



జరిగిందన్నారు. విద్యార్థులకు మంచి భోజనం అందించాలని స్కూల్స్ అంగన్వాడి సిబ్బందికి సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అసీఫ్ ,సీనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.



# బీ ఆర్ ఎస్ నాయకులు దృశ్యప్రచారం మానుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే, నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్**



తల్లాడ/నవంబర్ 28(జర్నలిసస్ట్ వార్త): బీ ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై చెస్తున్న దృశ్యప్రచారం మానుకోవాలి కాంగ్రెస్ కాపా సుధాకర్ అన్నారు. గురువారం తల్లాడ మండలంలో ఉన్న జిన్నింగ్ మిల్లును సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి ,గతంలోనే ఓపెనింగ్ చేసిన విషయం విధితమేనన్నారు. గత రెండు రోజులుగా సాంకేతిక లోపాల వల్ల జిన్నింగ్ మిల్ ఆగిపోయింది. అది రైతులకు కూడా తెలిసిన వాస్తవం మన్నారు. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,బి ఆర్ఎస్ మండల నాయకులు కావాలని సీసీఐ పత్తి కొనడం లేదని దృశ్యప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ నిన్న బుధవారం ఉదయం వారు వెళ్లే సమయానికి జిన్నింగ్ మిల్ రన్నింగ్ లోనే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక బి ఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ మాటలను రైతులను నమ్మే పరిస్థితి లేదు. కావున మాజీ ఎమ్మెల్యే, నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి లేకపోతే రైతులు తగు గుణపాఠం చెపుతారన్నారు.

# ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలు



రాయపర్తి/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో గురువారం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.%వ% సందర్భంగా ఆయన చిత్రపటానికి రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, ఎంఎస్పి నాయకులతో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన మేధావి అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన, అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకాలు ఎన్నో చేశారని అనగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో ఎంతో కృషి చేశారు. స్రీలు విద్యలోనే కాకుండా రాజకీయాల్లో కూడా ముందుండాలని అన్నారు. భారతదేశంలో స్త్రీల విద్య విషయాలలో ఎన్నో స్కూలు కట్టించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎనగండుల శ్రవణ్, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ, ఎం ఎస్ పి మండల కార్యదర్శి కే మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్ మాదిగ ,పిరని రాజు మాదిగ, అయిత రవి, తాటికాయల మహేష్, ప్రశాంత్, చందు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**-చదువుతూనే ఉన్నత లక్ష్యానికి చేరుకుంటామ్ -మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**

**-ఆర్థిక పరిస్థితులు విద్య అడ్డు కాదు -ఎమ్మార్వో ఫణి కుమార్**






చెన్నారావుపేట/ నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త ): చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటామని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కస్తూరిబా బాలికల హాస్టల్లో 300 మంది విద్యార్థులకు కలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి వారు అందే యాదగిరి–లావణ్య, మమ్మద్ హఫీజ్,మమ్మద్ నజియా బేగం వారి సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎమ్మార్వో ఫణి కుమార్, ఎంపీడీవో శ్రీవాణి, ఏంఈవో బైరి సరళ, ఎస్సై రాకేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఉద్దేశంతో ప్రభుత్వాలు కస్తూర్బా స్కూల్ ప్రారంభించారని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సమన్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు, ఎన్ని ఆస్తులు అంతస్తులు ఉన్నా అవి చిరకాలం ఉండవని విద్యనే ఎల్లప్పుడూ మనకు సహకారంగా ఉంటుందని ఆయన సూచించారు. ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డు కాదని, వీధిలైట్లకింద కూర్చుని చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలిపారు . దుప్పట్ల దాత అందే యాదగిరి–లావణ్య మాట్లాడుతూ విద్యతోటే సమాజంలో గౌరవ మర్యాద దక్కుతాయని, విద్య తోటే సమాజంలో మంచిగుర్తింపు సాధ్యమవుతుందని, ఉన్నతమైన ఆశయాలను సాధించాలంటే విద్య ప్రధానమని ఆయన అన్నారు, విద్య పరంగా నా నుండి ఎల్లవేళలా మీకు సహకారం ఉంటుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాష మియా, పరికి మధుకర్, మరో దాత మహమ్మద్ హఫీజ్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఓ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నర్మెట యాదగిరి,బొమ్మెర యాలాద్రి, కలామ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి హనుమాన్ల రాజేందర్, పెళ్లి ప్రభాకర్ ఊడుగుల రాజ్ కుమార్, ఉపాధ్యాయురాలు రాజలక్ష్మి విజేత, రజిత, షాహిన, కవిత, సప్న,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# కేసుల నిర్ధారణపై నోడల్ సూపర్వైజర్లకు శిక్షణ

**- కుష్టి వ్యాధి నిర్మూలనకై చేపట్టనున్న ఇంటింటి సర్వే - ప్రజలంతా వైద్య సిబ్బందికి సహకరించాలి**

**- వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు**






వరంగల్ బ్యూరో/నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయం మీటింగ్ హాల్లో గురువారం లెప్రసీ అవగాహన, కేసుల నిర్ధారణపై జిల్లాలోని నోడల్ సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం వరంగల్ జిల్లాలో డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 15 వరకు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ద్వారా సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఒంటిపైన పాలిపోయిన, రాగి రంగులో, స్పర్శజ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బంది దృష్టికి తీసుకువెళ్ళాలని అన్నారు. చెవి వెనక, ముంజేతులు, కాళ్లు ఉపరితల నరములు, చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో వైద్య పరీక్షలు చేయించుకొని, డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ వ్యాధి మనం చేసిన పాపాల వల్ల వచ్చిందని, శాపం వల్ల వచ్చిందని భావించవద్దన్నారు. కుష్టివ్యాధి మైకోబాక్టీరియం, లెప్టి అనే బ్యాక్టీరియా వలన వస్తుందని వివరించారు. ఇది అన్ని రోగములవలే చికిత్సతో నయమవుతుందని తెలిపారు. కుష్టి వ్యాధితో బాధపడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరిచేసి, నయం చేయవచ్చని చెప్పారు. ప్రజలంతా సహకరించి తమ వ్యాధులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని డీఎంఎచ్ఓ కోరారు. శిక్షణ అనంతరం సర్వేకు సంబంధించిన ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నరసింహారెడ్డి, డిపిఎంఓలు వెంకన్న, అనుపమరెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి**





బోథ్ / నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త): గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం మని మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డిఅన్నారు. గురువారం బోథ్ మండలం లోని ఘన్పూర్ గ్రామంలో నాలుగు లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్ పనులకు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుంధన్నారు. నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఇంచార్జి మంత్రి సీతక్క సహకారం తో నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు తీసుకువస్తూ నియోజకవర్గం అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఎవరెన్ని అబద్దపు ప్రచారాలు చేసిన నియోజకవర్గ అభివృద్ధి ని అడ్డుకోలేరని అటువంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల రమేష్, సోనాలా టౌన్ ప్రెసిడెంట్ అనిల్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహ నాయక్**




రాయపర్తి/నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):నేడు వరంగల్ జిల్లా లో నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ నాయకులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాని గార్డెన్స్ లో వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంత%శీ% చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్రు నాయక్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**- షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ**




రాయపర్తి/నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం సుమారు 300 మంది విద్యార్థులు పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు రండి మనమందరం కలిసి గ్రామాలను బాల్య వివాహ అలరహిత గ్రామాలుగా తీర్చిదిద్దు దాం అని నినాదంతో షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారురు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహ రహిత గ్రామాలుగా మార్చుదాం అనే ప్రతిజ్ఞను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేసారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల ఉద్దేశించి హెచ్.ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామాలను బాల్యవివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధించినట్లవు ఉందని అన్నారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహాలు చేస్తే వారిలో శారీరక ఎదుగుదల లేక సమస్యలు ఎదుర్కొంటారని ఆయన అన్న రు. అనంతరం పాఠశాలలో బాల్యవివాహాలు నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రభాకర్ ,రాజేష్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ వారిచే సైకిళ్ళు బహుకరణ



చెన్నారావుపేట/ నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త ): చెన్నారావుపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపురం విద్యార్థినిలకు ఎంపవరింగ్ గర్ల్ స్టూడెంట్ విత్ బైస్కిల్స్ వారు సుదూర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థినిలకు రోటరీ క్లబ్ కేబిన్ డైరెక్ట్ మహమ్మద్ రఫీ ని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పెరుగు శ్రీనివాసులు కోరగానే గురువారం పాఠశాల విద్యార్థులకు రెండు సైకిళ్ళు లను అందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులుజయప్రకాష్, శ్రీదేవి, రమేష్, నాగమణి, అశోక్, జావెద్ అలీ పాల్గొన్నారు.ఉపాధ్యాయుడు కోరిన వెంటనే విద్యార్థులకు రెండు సైకిళ్ళు బహూకరించిన మహమ్మద్ రఫీ శ్రీనివాసులు ని అభినందించారు.

## ఏసీబీ కి చిక్కిన పంచాయతీ రాజ్ ఏఈ

### -హనుమకొండ హరిత హెూటల్ లో ఘటన



వరంగల్ జిల్లా/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పంచాయతీ రాజ్ ఏఈ గురువారం ఏసీబీకి చిక్కారు. వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయం లో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న కార్తీక్ రూ. 5వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్ కాంట్రాక్టు బిల్లుల కోసం గత కొంత కాలంగా ఏఈ కార్తీక్ చుట్టు తిరుగుతున్నాడు. సకాలంలో బిల్లులు క్లియరెన్స్ చేయకుండా ఏఈ కార్తీక్ తిప్పుకుంటూ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో విసుగు చెందిన సదరు మాజీ సర్పంచ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా జడ్పీ కార్యాలయానికి సమీపంలోని హనుమకొండ హరిత హెూటల్ లో ఏఈ కార్తీక్ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం జెడ్పీ కార్యాలయంలోనూ ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు.

## పీడిత జనబాంధవుడు జ్యోతిరావు పూలే

### -దళితరత్న అయిత మల్లేష్



రాయపర్తి /నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త ): మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ,మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయిత దళిత రత్న మల్లేష్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని జన్మించిన తండ్రి గోవిందరావు పిష్పాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి జ్యోతిరావు పూలే పేరు వచ్చిందని,అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిల్లోద్ధరణకు కృషి చేశారన్నారు. 1873 సెప్టెంబర్ 24న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల హక్కుల పొందడానికి సత్య సోదిక్ ఏర్పాటు చేశారు పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్తగా ఉద్యమకారునిగా సంస్కరణ ఉద్యమం సామాజిక ప్రజాస్వామ్యం స్థాపించటం భారతదేశానికి ఎంతో గర్వకారణం అని గుర్తు చేశారు.మహాత్తర సందేశాన్ని అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే రచించిన మహత్తర గ్రంథం గులాంగిరి సమాజంలో ఆనాటి పరిపాలన విధానంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే కంకణం కట్టుకున్నారు. దీనికి అప్పటి సంఘసంస్కర్త విటల్ రావు కృష్ణాజి వందేకర్ మహాత్మ బిరుదు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది గారే శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కంచర్ల ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామచందర్ దళిత నాయకులు ఇల్లందుల భగవాన్, ఎంజెఎఫ్ మండల కోశాధికారి అయిత లక్ష్మణ్ సత్తుపల్లి రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో నందీశ్వర స్వామికి అభిషేకం

### - కార్యనిర్వాహణ అధికారి నాగేశ్వర్ రావు దంపతులు





ఐనవోలు, నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండలం కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన మల్లికార్జున స్వామి దేవస్థానంలో గురువారం కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు దంపతులు బహుళ త్రయోదశిని పురస్కరించుకొని ప్రదోషకాలంలో నందీశ్వర స్వామికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ దారు గట్టు పురుషోత్తం శర్మ, అర్చకులు పాతర్లపాటి నరేష్ శర్మ, సాయిరామ్ శర్మ, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు అందించాలి

### - బీసీ కార్పొరేషన్ చైర్మన్ వినతి పత్రం అందజేత



కాజీపేట, నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు అందించాలని అన్నారు. గురువారం తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసి కుల సంఘాలు తెలంగాణ బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ మాట్లాడుతూ బిసి కులాల యువతి, యువకుల జీవనోపాధి కొరకు రాష్ట్రంలో బిసి కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి, వాటి ద్వారా సబ్సిడీ రుణాలు 5 వేల నుండి లక్ష రూపాయల వరకు బిసి బంధు పేరుతో కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న బిసి నిరుద్యోగ యువతి, యువకులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2024, 2025 బడ్జెట్లో బీసీలకు 8 వేలకోట్లు కేయించారు. ఇప్పటి వరకు ఈ సంవత్సరం వ్యక్తిగత రుణాలు అందించటానికి అర్హులైన బిసి కులాలకు సబ్సిడీ రుణాలు పొందుటకు ఆన్ లైన్ ధ్వారా దరఖాస్తు చేసుకోవడానికి గైడ్ లైన్స్ వెంటనే ఇవ్వాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రుణలు ఇవ్వాలని తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం తరపున కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతన కంటి ఆనందం, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్య, ప్రతాపగిరి బిక్షపతి, నందికంటి సాయికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు బొంత కృతిక

### -అభినందించిన ఉపాధ్యాయుల బృందం .





వర్ధన్నపేట/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు .ఈ పోటీలలో ప్రతిభ కనబరిచన విద్యార్థులను జిల్లా స్థాయికి అధికారులు ఎంపిక చేశారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బొంత కృతిక జిల్లా స్థాయికి ఎంపిక కా వడంతో ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్, ఉపాధ్యాయులు మదన్మోహన్, కళ్యాణి ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు రంగా అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

### - రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా









వరంగల్ బ్యూరో/ నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవుకోవాలని, లక్ష్యసాధనకై నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో వసతుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. వండిన మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుతోనే అభివృద్ధి, సమాజంలో గౌరవమని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ, తరగతి విద్యార్థులకు సామాన్య శాస్త్రం పాఠాలను కలెక్టర్ పిల్లలకు ప్రశ్నలు వేస్తూ, సమాధానాలు రాబట్టి ఉత్సాహపరిచారు. ఈ తనిఖీల్లో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ





మిర్యాలగూడ, నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): చిల్లాపురం గ్రామంలోనీ సీతారామాంజనేయ దేవస్థానంలో కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప నావాబిషేకం, కలశ పూజ కార్యక్రమాన్ని సురేష్ పండితులు, మిర్యాలగూడ అయ్యప్ప గుడి నాగరాజు గురుస్వామి చేత అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో గజ్జల శ్రీను భజన బృందం అయ్యప్ప పాటలు పాడగా, అయ్యప్ప, ఆంజనేయ స్వాములు ఆడుతూ, పాడుతూ, భక్తి శ్రద్ధలతో అభిషేకం చేశారు. ఈ అభిషేక కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు, భక్తులు, పరిసర ప్రాంతంలోని అయ్యప్ప స్వాములు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి వారి పూజలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి టీడీపీ నాయకుల పరామర్శ



ఖమ్మం/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం తెలుగుదేశంపార్టీ నాయకులు ఆరం రామయ్య తల్లి ఇటీవల మరణించగా గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాష్ట్ర పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి పార్లమెంట్ నాయకులు గుత్తా సీతయ్య ,పార్లమెంట్ అడాకు కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ చెరుకూరి చలపతిరావు తాత సుధాకర్ పార్లమెంటు నాయకులు తాళ్లూరు అప్పారావు మండల నాయకులు కిలారు సురేందర్ చలమల గోవిందు రోకటి నరసింహారావు మురళి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు

### : మాజీ మంత్రి తలసాని



హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

## హత్యాయత్నం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

రాయపర్తి/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కోత్త రాయపర్తి కాలానికి చెందిన మసీద్ ఏ ఆలంగిర్ లో బుధవారం అస్గర్ అనే వ్యక్తి నమాజ్ చేస్తుండగా మహమ్మద్ గౌస్ ఖాన్ వెనుక నుండి ఇనుప రాడ్ తో తల పగలగొట్టి, రెండు చేతులు ల పై కొట్టి గాయపర్చి,హత్యాయత్నానికి పాల్పడ్డాడు.దీంతో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గురువారం అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.

## వర్ధన్నపేట లో నేడే కెనరా బ్యాంక్ ప్రారంభం

వర్ధన్నపేట /నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా నూతనంగా కెనరా బ్యాంకు వర్ధన్నపేట లో నేడే కెనరా బ్యాంక్ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభించడం జరుగుతుందని వర్ధన్నపేట బ్రాంచ్ మేనేజర్ ఓ ప్రకటనధ్వరా తెలిపారు. వర్ధన్నపేటలోని బ్యాంక్ కస్టమర్లకు సేవలు అందించడంలో కెనర బ్యాంక్ ముందుంటుందన్నారు. వర్ధన్నపేట ప్రజలు కెనర బ్యాంక్ కస్టమర్లకు అండీస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరన్నపేట ప్రజల సౌకర్యం కోసం నూతన బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.





# అంబరాన్ని అంటుతున్న సంబరాలు

- వైభవంగా ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలు
- జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కుడా చైర్మన్, జిల్లా కలెక్టర్
- అలరించిన సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాటలు




వరంగల్ బ్యూరో/ నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ ఆర్ ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఈ వేడుకలను గురువారం కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ తో కలసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతను చాటుతూ ప్రముఖ రాష్ట్ర జానపద కళాకారులు అంతడపుల నాగరాజు బృందం ప్రదర్శించిన నృత్యరూపకం ప్రత్యేకంగా నిలిచింది.




తెలంగాణ అమరవీరులు, కవులు, కళాకారులు, పల్లెసంస్కృతి, గ్రామదేవతల బోనాలు, పోతురాజుల విన్యాసాలు, గణేశ్ ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, పీరీలు, దేశభక్తి, సమ్మక్క సారలమ్మ పూజలను ప్రతిబింబిస్తూ తమ అభినయాలతో అలరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బృందం తమ ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, కళాకారులు, కళాభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - పలు పాఠశాలలు తనిఖీ చేసిన వర్ధన్నపేట తహాశీల్దార్






వర్ధన్నపేట/ నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ పాఠశాలలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఎన్నిక పెట్టింది, విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలని వర్ధన్నపేట తహాశీల్దార్ విజయసాగర్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల పరిధిలో తహాశీల్దార్ విస్తృతంగా పర్యటించారు. పట్టణ కేంద్రంలోని గుబ్బెడి తండా, భవానికుంట తండా, మండల పరిధిలోని ఇల్లంద గ్రామ కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల పరిధిలోని పలు పాఠశాలలు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తున్నారో అన్న విషయమై బియ్యం, కోడిగుడ్లు, పప్పులు, నూనె, వంట సామాగ్రిలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు మంచి భోజనం అందించాలని స్కూల్స్ మరియు అంగన్వాడి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ తో పాటు ఆర్ఐ అసీఫ్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్

-50 కేజీల బియ్యం అందజేత




రాయపర్తి/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):మండలంలోని పేరికేడు గ్రామానికి చెందిన సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం మృతురాలి కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు, సుతారి యాదగిరి,బండి కుమార్, ఎడ్లపెల్లి నరేందర్రావు, అబ్బోజు సేనాపతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, వెంకటాచారి,గడ్డం సుధాకర్, బోళ్ల చిన్న సమ్మయ్య, ఆకారపు ఎల్లయ్య, సల్ల కోరయ్య, దురిశెట్టి రజనీకాంత్, ఎండి రహీం, మేడి శీను,సుతారి భద్రయ్య,పాల పుల్లయ్య బొల్లం రాజు, బండి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం




వరంగల్ బ్యూరో /నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు తల్లి గోరంటల సమ్మక్క సంవత్సరీక కార్యక్రమానికి గురువారం అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి తో పాటు చిప్పా వెంకటేశ్వర్లు, అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, అన్నమనేని దేవేందర్ రావు, గాదె ప్రభాకర్, బింగి మహేష్, గోరంటాల సాంబయ్య, గోరంటల మల్లేశం నాయకులు తదితరులు ఉన్నారు.

# పదేళ్లపాటు అన్ని శాఖల్లో వేలు పెట్టి పలు వ్యవస్థలను చిన్నాభిన్నం

### కేటీఆర్ పై రఘునందన్ తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసికట్టుగా పనిచేస్తున్నాయంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా మండిపడ్డారు. కేటీఆర్ ట్వీట్ ను రీట్వీట్ చేస్తూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. తామే కనుక కాంగ్రెస్ తో కలిసిపోయి ఉంటే ఇప్పుడు ఇలా ట్వీట్లు పెడుతూ ఉండేవాడివి కాదు, చర్లపల్లి జైలులో చిప్పకూడు తింటూ ఉండేవాడివని అన్నారు. కేటీఆర్ పనికిమాలిన స్టేట్ మెంట్లు చూస్తుంటే అధికారంతో



పాటు ఆయన తన మెదడును కూడా కోల్పోయినట్లు ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్లలో అన్ని శాఖల్లో వేలుపెట్టి తెలంగాణ ఆర్థిక, విద్య, వైద్య వ్యవస్థలను కేటీఆర్ చిన్నాభిన్నం చేశాడని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. రాజకీయాలు ఎలా చేయాలో కేటీఆర్ లాంటి వారి దగ్గర నేర్చుకోవాల్సిన దౌర్భాగ్యం తమకు పట్టలేదన్నారు. రాజకీయం ఎలా చేయాలో, ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించాలో ఆయనకు తెలిసి ఉంటే చేతిలో ఉన్న అధికారం కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదన్నారు. కేటీఆర్ ను నమ్మి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కేసీఆర్ ప్రస్తుతం ప్రజలకు ముఖం చూపించలేక ఫాంహౌస్ కే పరిమితమయ్యాడని రఘునందన్ రావు చెప్పారు.



# ఓటీటీలో కిరణ్ అబ్బవరం క

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా క సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడని తెలిసిందే. 1970 ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాంశంతో వచ్చిన ఈ చిత్రం ఈ మూవీ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రిలీజై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీని థియేటర్లలో మిస్సయిన వారి కోసం డిజిటల్ ఎంట్రీ అప్‌డేట్ వచ్చేసింది. ప్రస్తుతం క పాపులర్ ఓటీటీ ప్లాట్‌పాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు క డాల్బీ విజన్‌లో సందడి చేస్తుండటం విశేషం. ఈటీవీ విన్‌లో డాల్బీ విజన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తొలి సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది క. ఇంకేంటి మరి డాల్బీ విజన్‌లో మీరూ చూసేయండి. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.

# పారడైజ్‌తో ప్రేక్షకుల ముందుకు నాని



సరిపోదా శనివారం సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న2. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. త్వరలోనే నాని సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడు. కాగా ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడట. అంతేకాదు మరో పాపులర్ తెలుగు యాక్టర్ కీ రోల్‌లో నటిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇంతకీ ఎవరా నటుడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మోహన్ బాబు-నాని పోరు ఎలా ఉండబోతున్నది సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నాడట. భారీ స్థాయిలో రాబోతున్న ఈ సినిమా హీరోయిన్, ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# తలైవా బర్త్‌డే గిఫ్ట్... జైలర్-2 షూటింగ్ షురూ..!

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్- కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబోలో వచ్చిన జైలర్ బాక్సాఫీస్ ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ జైలర్ 2 కూడా వస్తుందని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఆసక్తికర వార్త ఒకటి తెరపకి వచ్చింది. సీక్వెల్ షూటింగ్‌కు అంతా రెడీ అయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం జైలర్ 2 ప్రోమో షూట్‌ను డిసెంబర్ 5న జరుపనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమోతోపాటు కూలీ న్యూ లుక్ పోస్టర్‌ను విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఇదే నిజమైతే అభిమానులు, మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పొచ్చు. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని ఇప్పటికే నెల్సన్ దిలీప్ కుమార్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు. మరి వీరంతా సీక్వెల్‌లో కూడా ఉంటారా..? అనేది తెలియాల్సి ఉంది. దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. రజినీకాంత్ మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్న కూలీ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'గేమ్ ఛేంజర్' నుంచి 'నానా హైరానా'

చరణ్ హీరోగా రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. అనేక అంచనాల నడుమ తెలుగు .. తమిళ .. హిందీ భాషల్లో వచ్చే సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదలవుతుంది. చరణ్ - కియారా అద్వానీ జోడీ మధ్య కెమిస్ట్రీని స్టార్ డైరెక్టర్ శంకర్ ఎంత గొప్పగా తెరకెక్కించారోనని అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడింది. ఈ సినిమా నుంచి రొమాంటిక్ సాంగ్ విడుదలైంది. తెలుగులో 'నా నా హైరానా'.. హిందీలో 'జానా హైరాన్ సా'.. తమిళంలో 'లై రానా' అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ పాట ప్రేక్షకులను సమ్మోహనపరుస్తోంది. ఈ పాటను తెలుగులో రామజోగయ్యశాస్త్రి రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కౌశర్ మునీర్ రాశారు. ఈ పాటకు సంబంధించిన బీటీఎస్‌కు కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. మేకింగ్ విషయానికి వస్తే, శంకర్ తనకు తానే సాటి అని మరోసారి 'నా నా హైరానా' పాటతో నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌లో ఈ పాటను ఇప్పటివరకు ఎవరూ చిత్రీకరించని విధంగా 'రెడ్ ఇన్‌ఫ్రా' కెమెరాతో చిత్రీకరించారు. ఒక్కో సన్నివేశం ఒక్కో పెయింటింగ్‌లా విజువల్ బ్యూటీతో ఈ పాట మనసుని తేలిక పరుస్తోంది. మళ్లీ మళ్లీ చూడాలనుకునేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీగా ట్యూన్ చేశారు. సరిగమ మ్యూజిక్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోన్న 'గేమ్ చేంజర్' సినిమాలోని ఈ పాటను శ్రేయా ఘోషల్, కార్తీక్ పాడారు. బాస్కో మార్టిన్ కొరియోగ్రఫీని అందించారు.




# టీం అందరినీ మిస్ అవుతున్నా : రష్మిక

పుష్ప-2' షూటింగ్‌ను గత సోమవారం రోజున ముగించిన విషయం తెలిసిందే. దాదాపు రెండు సంవత్సరాలుగా సాగిన షూటింగ్‌కు ఆ రోజు గుమ్మడికాయ కొట్టేశారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా షూటింగ్ తాలూకు జ్ఞాపకాలను తలచుకొని ఉద్వేగానికి గురైంది కథానాయిక రష్మిక మందన్న. షూటింగ్ చివరి రోజు ఇక తాను సెట్‌లోకి రాలేనని తెలిసి ఎమోషనల్‌గా ఫీలయ్యానని రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొంది. 'నవంబర్ 25 నా జీవితంలో భావోద్వేగభరితమైన రోజు. షూటింగ్ చివరి రోజు అని తెలిసి చాలా బాధపడ్డాను. ఆఖరి రోజు ఓ స్పెషల్‌సాంగ్ షూట్ చేశాం. రాత్రి వరకూ సెట్‌లోనే ఉన్నా. గత ఐదేళ్లుగా ఈ టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నా కాబట్టి అది సెట్‌లాగా అనిపించలేదు. అది నా ఇల్లులా మారింది. అప్పటివరకు సినిమా కోసం పడిన కష్టం, షూట్ సమయంలోని ఎన్నో జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. షూటింగ్ పూర్తయిందనే సంతోషం ఓ వైపు, సెట్‌ను విడిచిపోతున్నానే బాధ మరో వైపు..ఇలా ఎన్నో భావోద్వేగాలతో నా మనసు నిండిపోయింది. టీమ్ అందరిని మిస్ అవుతున్నాననే బాధతో ఒక్కసారిగా కన్నీళ్లొచ్చాయి. నేను చాలా రోజుల తర్వాత ఏడ్చాను. అలా ఎందుకు ఫీల్ అయ్యానో అర్థం కాలేదు. గొప్ప టీమ్‌తో పనిచేసినప్పుడు వారితో తెలియని అనుబంధం ఏర్పడుతుంది. ఆ ఫీలింగే నన్ను కదిలించింది' అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొంది.



# వెన్నెల కిశోర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' టీజర్

టాలీవుడ్ కమెడియన్ వెన్నెల కిషోర్ డిటెక్టివ్ పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. 'చంటబ్బాయ్ తాలుకా' అనేది ఉపశీర్షిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రైటర్ మోహన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనన్య నాగళ్ల హీరోయిన్‌గా నటించారు. శ్రీకాకుళంలో జరిగిన ఓ హత్య కేసులో పోలీసులకు కూడా అంతుచిక్కని రహస్యాల్ని ఓ లోకల్ గూఢచారి ఎలా ఛేదించాడన్నదే ఈ మూవీ కథ. టీజర్‌లో ఎప్పటిలానే వెన్నెల కిశోర్ తనదైన కామెడీ, డైలాగ్ డెలివరీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. "అవుట్ లుక్ చూసి కాదు సార్.. అవుట్ పుట్ చూసి ఇవ్వండి. ఛాన్సిస్తేనే కదా చిరంజీవి మ్యాచో మెగాస్టార్ అయ్యారు", "ఈ క్రైమ్‌లో పాత్రధారి, సూత్రధారి, కపటధారితో పాటు ఓ మాయదారి కూడా ఉన్నాడు" అనే డైలాగులు టీజర్‌లో బాగున్నాయి. డిసెంబర్ 25న ఈ మూవీ విడుదల కానుంది.

